జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 18 | మే | 2025 ◆ పేజీలు : 3

## కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటుకు కృషి చేస్తా

- ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



**కొత్తగూడెం కలెక్టరేట్, మే 17, ప్రజాజ్యోతి :** హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద పారిశ్రామిక కేంద్రమైన కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటు కోసం కేంద్రస్థాయిలో కృషి చేస్తున్నట్లు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. గతంలో కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని పలుమార్లు కలిశామని, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి కేంద్ర ప్రత్యేక బృందం కూడా వచ్చి సర్వే చేసిందని గుర్తు చేశారు. ఇక్కడి కలెక్టర్ కేంద్రానికి ఓ రిపోర్ట్ కూడా ఇవ్వబోతు న్నారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన ముగ్గురు మంత్రులు ఉన్నారని, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అభివృద్ధికి వారు రాష్ట్రంలో మిగతా జిల్లాలన్నింటీ కంటే ఎక్కువ నిధులు ఇక్కడికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని వివరించారు.





- ప్రజల సొమ్మును దుబారా చేసిన కెసిఆర్ కు అభివృద్ధితోనే సమాధానం చెబుతాం..
- గిరిజనుల అభివృద్ధి కోసం 12,500 కోట్లు ఖర్చు చేస్తున్నాం..
- గోదావరి నదిపై నావిగేషన్కు త్వరలో అధ్యయనం చేయిస్తాం..
- సమగ్ర అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం..
- పాల్వంచ పర్యటనలో డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క

### రాష్ట్రాభివృద్ధిని అందుకునే శక్తి...
# దేశంలో ఏ రాష్ట్రానికి లేదు

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 17, ప్రజాజ్యోతి:** పాల్వంచ మండలంలోని పలు ప్రాంతాలలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం శాస నసభ్యులు కూనం నేని సాంబశివరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘు రామిరెడ్డి, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణ పరిధిలో 18, 17 కోట్ల రూపాయలతో నూతనముగా నిర్మించనున్న మూడు 33 కెవి సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అదేవిధంగా కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న డివిజనల్ ఇంజనీరింగ్ కార్యాలయాన్ని, జిల్లా స్టోర్ కార్యాలయాన్ని, డిప్యూటీ సీఎం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురామిరెడ్డి , కొత్తగూడెం, వైరా శాసనసభ్యులతో కలిసి, పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం కొత్తగూడెం కలెక్టరేట్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ ఉన్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను పరి శీలించారు. అనంతరం ఐ డి ఓ సి కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు శాశ్వతంగా ఉపయోగపడే సంక్షేమ పథకాలను తీసుకొచ్చి మంచి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి దేశంలో ఏ రాష్ట్రానికి లేదన్నారు. పదేళ్లు ఫామ్ హౌస్ లో ఉండి ప్రజల సొమ్మును దుబారా చేసిన

మిగతా 2 లో...

### వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి కుంటు పడకుండా
# ముందస్తు చర్యలు తీసుకోవాలి

- రోజుకు 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలి
- సమీక్ష సమావేశంలో చైర్మన్ అండ్ ఎండి ఎన్. బలరామ్



**కొత్తగూడెం సింగరేణి, మే 17, ప్రజాజ్యోతి :** వర్షాకాలం సమీపిస్తూన్న నేపథ్యంలో సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా కుంటుపడకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ ఎండీ ఎన్. బలరామ్ అన్ని ఏరియాలోని

మిగతా 2 లో...

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
# అభివృద్ధికి సహకరించాలి

- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం కలెక్టరేట్, మే17, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని కొత్తగూడెం శాస నసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క మల్లు జిల్లాలో విద్యుత్ ఉప కేంద్రాలు, కార్యాలయాల శంకుస్థాపన, హైలెవెల్ బ్రిడ్జిల ప్రారంభోత్సవ కార్య క్రమాలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఐడిఓసి



కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు

మిగతా 2 లో...

# రాష్ట్రాభివృద్ధిని అందుకునే శక్తి... దేశంలో ఏ రాష్ట్రానికి లేదు





(మొదటి పేజీ తరువాయి...)

మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభి వృద్ధి పనులను ఓర్వలేక అడ్డగోలుగా మాట్లాడే ఆయనకు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితోనే సమాధానం చెబుతామ న్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో జీవించేలా అడవి నష్టపోకుండా ఉండేవిధంగా ఇందిరా సౌర జల వికాసాన్ని త్వరలో ప్రారంభించినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. గిరి జనులపై భారం పడకుండా ఈ పథకం కోసం రూ 12,500 కోట్లు వెచ్చిస్తున్నామ న్నారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే లేనం త విద్యుత్ డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరాను అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కరెంటును తీసుకువచ్చింది కాంగ్రెస్సే నని, కేసీఆర్ తెచ్చింది ఏమీ లేదని ఇచ్చింది కూడా శూన్యమని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు, అదేవిధంగా కృష్ణా పరివాహక ప్రాంతంలోని గిరి జనులకు ప్రతి మూడు నెలలు, ఆరు నెలలకు ఆదాయం వచ్చే విధంగా ఇందిరా గిరి జిల్లా వికాసం పథకాన్ని రూపొందించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వమే బోర్లు వేయించి సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించి డ్రిప్పు, స్ప్రింక్లర్లను ఏర్పాటు చేసి ఉద్యాన శాఖ ద్వారా అవకాడో, వెదురు వంటి పంట లు సాగు చేయిస్తామన్నారు. సోమవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చం పేటలో ఈ పథకాన్ని ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. 2023= 24 సంవత్సరంలో రాష్ట్రంలో 15 వేల మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ ఉండగా గత పాలకులు అది కూడా సక్రమంగా చేయలేకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి ఈ మార్చిలో 17, 162 మెగావాట్ల పిక్ డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా విద్యుత్తును సరఫరా చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ దేన ని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఈ విద్యుత్ డిమాండ్ ఏర్పడలేదని, థర్మల్ పవర్ తో పాటు హోస్టల్లో అందు బాటులో ఉన్న సోలార్, హైడల్, విండ్ పవర్ ను త్వరలో వినియోగంలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. 20వేల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా రాష్ట్ర ప్రభు త్వం ప్రణాళికల రూపొందించుకొని ముందుకు పోతుందన్నారు. సీతా రామ ప్రాజెక్ట్ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్టుగా ముందుకు తీసుకుపోతున్నామని, ప్రాజెక్టు కాలువకు కావల సిన భూసేకరణ చేపట్టాలని అందుకు అవసరమైన నిధులను విడుదల చేస్తున్నామన్నారు. ప్రాజెక్టులను నిర్మించి సాగునీటి కాలువలు నిర్మించకపోవడంతో ఉపయోగం ఉండదని, బ్యారేజీలు, రిజర్వాయర్లు కట్టి వదిలేస్తే సముద్రంలో నీళ్లు ఉన్నట్టే కానీ ఉపయోగం ఉండదని ఉదహరించారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఏ ప్రాజెక్టు నుంచి ఒక్క ఎకరాకు సాగునీరు ఇవ్వలేదని, లక్ష కోట్లు ఖర్చు చేసిన కాళేశ్వరం నుంచి కూడా ఒక్క ఎకరం కు సాగునీరు అందలేదన్నారు. డిండి, ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టులను గుర్తించి వాటికి ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన నిధులు, అభివృద్ధి పనుల గురించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఢిల్లీలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి రాష్ట్రానికి చెందిన ఎంపీలంతా కలిసి కేంద్ర మంత్రులతో సంప్రదింపులు జరుపుతారని, తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంత్రులు కూడా ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులు అధికారులు కలుస్తారని వివరించారు. రాష్ట్రంలోని అనేక జిల్లాలను కలుపుతూ రీజనల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని , రీజనల్ రింగ్ రోడ్లకు ఔటర్ రింగ్ రోడ్లకు మధ్య ఫార్మా అగ్రికల్చర్ హౌసింగ్ వంటి పలు రకాల క్లస్టర్లను నిర్మించబోతున్నట్లు తెలిపారు. అదేవిధంగా అన్నివర్గాల పిల్లలకు ఉచితంగా ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను నిర్మిస్తున్నామన్నారు. మొదటి దశలోనే 1 04 నియోజక వర్గాలలో ఈ పాఠశాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి టెండర్ల ప్రక్రియను ప్రారంభించామన్నారు . ఒక్కో పాఠశాలకు 200 కోట్లు ఖర్చు చేస్తున్నామని సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో ఆధునిక పద్ధతుల్లో ఈ పాఠశాలలు నిర్మాణం జరుగుతుందన్నారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ జిల్లా సమగ్ర, అభివృద్ధికి అన్ని రకాల రవాణా వ్యవస్థలు ఎంత అవసరమని అన్నారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామాలయం అభివృద్ధికి రామాలయం చుట్టూ జాతీయ రహదారులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొత్తగూడెం నుండి కౌతాలంపూర్, కొత్తగూడెం నుండి హైదరాబాద్ వయా ఇల్లందు రహదారుల నిర్మాణం జరుగుతుందని, అదేవిధంగా పోలవరం, సమ్మక్క సారక్క అన్నారం, సుందెల్ల కాళేశ్వరం రిజర్వాయర్లు పూర్తి అయ్యాయి కావున నావిగేషన్ అధ్యయనం చేపట్టి జల రవాణాకు ప్రణాళికలు చేపట్టాలని డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కను కోరినట్లుగా తెలిపారు. జిల్లాలో ఎయిర్పోర్ట్స్ కోసం గతంలో సూచించిన స్థలం ఏర్పోర్ట్ ఆఫ్ ఇండియా కొన్ని కారణాలవల్ల అనుమతులు లభించలేదని, ఈ విషయంపై త్వరలో మళ్లీ అధ్యయనం చేపడతామని తెలిపారు. గిరిజన జిల్లా అయినటువంటి జిల్లాల్లో నల్ల బంగారంతో రాష్ట్రానికి వెలుగులు జమ్మిన జిల్లాల్లో అభివృద్ధి ఆగకుండా మారిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రజలకు ఏది అవసరమో వాటిని అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి అన్ని నియోజకవర్గాలలో శాసనసభ్యులు తమ పరిధిలో కెనాల్ నిర్మాణానికి భూమి సేకరణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఆర్థికపరమైన కష్టాలు వచ్చినప్పటికీ భవిష్యత్తులో ఆదాయాన్ని పెంచుకొని ఈ రాష్ట్రాన్ని దేశంలోని అగ్రహారం గా ఉండే విధంగా అభివృద్ధి చేస్తూ గిరిజన జిల్లాను నవ కాంతులతో మెరిసే విధంగా అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళ్లడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చేయమని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని రైతులు, కార్మికులు, కూలీలు, ఉద్యోగులు వారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. పామాయిల్ తోటలకు లో వోల్టేజి సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తుమ్మల అన్నారు. అడవి స్థానంలో ఆయిల్ ఫామ్ సాగు చేపడుతున్నామని, జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో గిరిజనలు పోడు భూమిలో ఎక్కడైతే నీటి సౌకర్యం లేదో అక్కడ వెదురు పెంపకం ద్వారా ఆదాయం గడించి గిరిజనులు ఆర్థిక అభివృద్ధి చెందుతున్నారని, అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగులో మునగ సాగు చేపడుతూ కలెక్టర్ సారథ్యంలో రైతులు ఎంతో అభివృద్ధి చెందుతున్నారు అన్నారు. కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కోసం ప్రతిపాదించిన వెంటనే ముఖ్యమంత్రి అందుకు ఆమోదం తెలిపారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా జితేష్ వి పాటిల్ ఉండడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రుల వెంట ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, సింగరేణి సిఎండి బలరాం, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్ తో పాటు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ సిపిఐ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅభివృద్ధికి సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి...)

మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పదంలో నిలిపేందుకు గాను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కొత్తగూడెం జిల్లా అన్ని వనరులు పుష్కలంగా ఉన్నాయని జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు గాను పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసి ఉన్నదని వాటిని ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. జిల్లాలో అటవీ భూమి అధికంగా ఉందని, పర్యాటకంగా అభివృద్ధిపరిచేందుకుగాను జిల్లాలో జూ పార్క్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఎయిర్పోర్ట్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. అదేవిధంగా జిల్లాలో పాస్ పోర్ట్ ఆఫీస్, ముర్రేడు వాగు రిటర్నింగ్ వాల్లు నిర్మాణం, కొత్తగూడెంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద క్రీడా మైదానం జిల్లాలో 25 ఎకరాలలో ఏర్పాటుకు కృషి చేయాల న్నారు. జిల్లాలో ఉన్నటువంటి పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని , కేటీపీఎస్ లో ఉన్నటువంటి 24 వేల మంది కాంట్రాక్ట్ కార్మి కులను రెగ్యులైజేషన్ చేయాలని, మిగతా కార్మికులకు ఐడి కార్డులు అందజేయాలని కోరారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం ప్రజల కు పలు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తుందని, వాటితోపాటు జిల్లా అభి వృద్ధికి అవసరమైన అన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు.

## వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి కుంటుపడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

జనరల్ మేనేజర్లను కోరారు. శనివారం ఆయన కొత్తగూడెం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లతో ఉత్పత్తి పై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ క్వారీలలో నీరు నిలిచి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నందువల్ల ముందస్తుగా సంపులలోని నీటిని తొలగించడం కోసం తగినన్ని మోటారు పంపులను సమకూర్చుకొని సంసిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గనులవారీగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. రోజుకు కనీసం 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఈ అండ్ ఎం. డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్, పా కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డి. ఎం సుభాని, డైరెక్టర్ సి పి పి మనోహర్ , జి.ఎం మార్కెటింగ్ ఎన్. వి రాజశేఖర్ రావు లతో పాటు అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ లోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రయివేటు స్కూల్స్ బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించవద్దు

- ఎంవీఐకు సామాజిక సేవకుని వినతి



**భద్రాచలం, మే 17(ప్రజాజ్యోతి ):** ప్రయివేటు స్కూల్ బస్సుల్లో విద్యార్థులను పరిమితికి మించి ఎక్కించుకోవద్దని, డ్రైవర్లకు చట్టబద్ధమైన హక్కులు కల్పించడంతో పాటు ఖాకీ యూనిఫాం ఇవ్వాలని భద్రాచలం ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్యకు సామాజిక సేవకుడు కర్నె బాబూరావు శనివారం వినతిపత్రం అందజేశారు. తొలుత ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. ప్రయివేటు స్కూల్ బస్సుల్లో నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి విద్యార్థులను ఎక్కిస్తున్నారని, బస్సుల ఫిటెనెస్, ఇన్సూరెన్స్ ఫోర్సులో ఉందా లేదా తనిఖీలు నిర్వహించాలని, విద్యార్థుల భద్రతకు తగిన విధంగా వారు వ్యవహరించేలా చూడాలని ఆ వినతిలో కోరారు. దీనికి స్పందించిన ఆయన ప్రయివేటు బస్సు డ్రైవర్లకు నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నామని, పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించినా, ర్యాష్ డ్రైవింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్ చేసినా, ఫిట్నెస్ పాటించకపోయినా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు.

# ఎన్ ఎండిసి లిమిటెడ్ స్పాంజ్ ఐరన్ యూనిట్ పునరుద్ధరణ






**పాల్వంచ టౌన్, మే17, ప్రజాజ్యోతి :** పాల్వంచ, కొత్తగూడెం స్థానిక కార్మికులు, ప్రజలు ఎన్ ఎమ్ డి సి.స్పాంజ్ ఐరన్ పునరుద్ధరణ చేయడం వలన పాల్వంచ పరిసర ప్రాంతాలలో అభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులను మర్యాద పూర్వకంగా కలిసి తెలియజేశారు. అదే విధంగా స్పాంజ్ ఐరన్ కి అన్నివిధాల అందుబాటులో, ధర్మల్ పవర్ ప్లాంట్, బొగ్గు కర్మాగారము, కిన్నెరసాని జలాశయం అందు బాటులో ఉన్నాయన్నారు. వీటిని ఉపయోగించుకోవచ్చు అని అన్నారు. 1975 లో జలగం వెంగళరావు శంకుస్థాపన చేయగా 1980 లో ప్రారంభించినట్లు తెలిపారు. కొంత కాలం లాభాల బాటలో స్పాంజ్ ఐరన్ సంస్థ నడిచిందని, తర్వాత కొన్ని అనివార్య కారాణాల వలన నష్టాల బాటలో రావడం వలన నిలిపి వేయడం జరిగిందన్నారు. నిరుపయోగంగా ఉన్న ఎన్ ఎం డి సి సంస్థ భూమి ఉపయోగించుకోవడం వలన ప్రభుత్వం అదే విధంగా, స్థానిక కార్మికులు, ప్రజలకు మేలు జరుగుతుందని కోరుతున్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి జాతర





**చుంచుపల్లి, మే 17, ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని చుంచుపల్లి తండాలో పెద్దమ్మ తల్లి జాతర ను శనివారం ఘనంగా నిర్వహించారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతర సందర్భంగా అక్కడ పూజారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జాతరలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జాతర సందర్భంగా అడవి నుండి పెద్దగుట్ట నుండి సర్వల్ కర్రలను తీసుకొస్తారు. ఈ కర్రలు తేవడానికి రెండు రోజులుగా కమిటీ సభ్యులు ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తారు. సాయంత్రము ఈ సర్వేలను తీసుకువచ్చి గుడి చుట్టూ మూడు ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఈ ఊరేగింపులో అనేకమంది యువకులు గ్రామస్తులు భారీగా పాల్గొంటారు. ఊరేగింపు అనంతరం ఆ కర్రలను కనులను నరికి మొక్కలు చేసి ఆదివారం ఉదయం తెల్లారి జామున. హోమ గుండము నిర్మిస్తారు. అమ్మవారికి మేకపోతులు కోళ్లను బలిస్తారు.



# భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు



**భద్రాచలం కల్చరల్, మే 17(ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణ తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# సీజెంటా ద్వారా అధిక దిగుబడి




**గుండాల, మే 17, ప్రజాజ్యోతి :** సీజెంటా విత్తనాల ద్వారా రైతాంగానికి అధిక దిగుబడి లభిస్తుందని సీజేన్టాక్ కంపెనీ దక్షిణాది డి ఎం జగదీష్ దాస్ తెలిపారు. శనివారం గుండాల మండల కేంద్రంలో సీజెంటా మొక్కజొన్న విత్తనాల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన రైతు సదస్సులో ఆయన మాట్లాడుతూ 90 దేశాల్లో 28 వేల మంది ఉద్యోగస్తులతో సీజెంట వ్యవసాయ ఉత్పత్తులు ఉత్పాదన చేస్తుందని మొక్కజొన్న తెలంగాణ ప్రాంతంలో అత్యధికంగా సీజెంట ఉత్పత్తి సాధిస్తుందన్నారు. రైతాంగం సీజెంటా పనితీరును అవగాహన కల్పించుకుని మొక్కజొన్న సాగులో మెలకువలు తీసుకుని అధిక దిగుబడి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానాల వెంకటేశ్వర్లు, మానాల ప్రణీత్, పిఎం మహేష్, డిఎం రాంభూపాల్, పీఎం నవీన్, నాయక్, సీజేంట సిబ్బంది గుంటూరు, ఏలూరు ఉత్తమ రైతులు పాల్గొన్నారు. తదనంతరం సీజెంటా మొక్కజొన్న ధర అధిక దిగుబడి సాధించిన రైతులను సన్మానించి వారికి ప్రశంసా పత్రం అందజేశారు.



# చల్లంగా చూడమ్మ పెద్దమ్మ తల్లి

- అంగరంగ వైభవంగా గిరిజన తండాలో పెద్దమ్మ తల్లి జాతర
- మొక్కులు చెల్లించుకున్న గిరిజనులు
- 15 రోజులుగా విశిష్ట పూజలు
- భక్తికి మారుపేరే అగ్గిగుండం



**కొత్తగూడెం, మే 17, ప్రజాజ్యోతి :** రెండేళ్లకు ఒకసారి వచ్చే పెద్దమ్మ తల్లి జాతరను శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండాలో అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి గిరిజన కుటుంబాలలో 15 రోజులపాటు విశిష్ట పూజలు అందుకున్న పెద్దమ్మ తల్లి పోతురాజుల ఉత్సవ విగ్రహాలను ఆలయ కమిటీ సభ్యులు చుంచుపల్లి తండాలోని జాతర వేడుకకు తీసుకువచ్చారు. ఆదివాసి గిరిజనుల సాంప్రదాయ పద్ధతిలో జరిగే పెద్దమ్మ తల్లి జాతర బంజరుల గిరిజనుల సైతం మేమున్నామంటూ జాతరకు తమ వంతు భాగస్వామ్యం అయ్యారు. అడవి నుంచి పూజలను అందుకున్న సరువులు పెద్దమ్మ తల్లికి సాంప్రదాయ పద్ధతులు పూజలను అందుకొని పెద్దమ్మ తల్లికి సమర్పించారు. ఆదివారం ఉదయం 6 గంటలకు నిర్వహించి అగ్గిగుండం కార్యక్రమం తో జాతర ముగింపు దశకు చేరుకుంటుంది. జాతరను తిలకించేందుకు గిరిజన తండా తో పాటు పరి సర ప్రాంత ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి బాబు నాయక్ ఆధ్వర్యంలో తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. జాతరకు వచ్చిన విశిష్ట అతిధులను బాబు నాయక్ ఆధ్వర్యంలో సత్కారాలు చేపట్టారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగానే సకల సౌకర్యాన్ని కల్పించడంలో చుంచుపల్లి తండా వాసులు భూక్య వీరన్న ఆధ్వర్యంలో సేవలందించారు. వీరి వెంట శివ ,కిషన్ గణేష్ కుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తండాలో జాతర ఐక్యతను చాటుకుంటుంది

- శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

సాంప్రదాయ పద్ధతిగా జరిగే గిరిజన తండాలో రెండేళ్లకు ఒకసారి జరిగే పెద్దమ్మ తల్లి జాతర వారిలో ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. జాతరకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ చుంచుపల్లి గిరిజన తండావాసులు తనంటే ఎంతో గౌరవం మర్యాదలను ప్రదర్శిస్తారని సిపిఐ పార్టీకి బలమైన శక్తిగా గిరిజనులు వెన్నుదండిగా ఉన్నారని జాతరలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష ,చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి , మాజీ ఎంపీటీసీ సభ్యులు భూక్య రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, వీరన్న తదితరులు పాల్గొన్నారు .



